

సీనియర్ నటుడు కాకరాల వీర వెంకట సత్యనారాయణ 86వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆయనను సన్మానించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ కే నారాయణ, వృద్ధాశ్రమంలోని సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

*–కొండాపూర్, డిసెంబర్ 18*



చందానగర్ డివిజన్ పరిధిలోని శిల్ప ఎన్‌క్లేవ్ కాలనీలోని విశాఖ శ్రీ శారదాపీఠం పాలిత శ్రీలక్ష్మి గణపతి దేవాలయంలో కొనసాగుతున్న సహస్ర రుద్ర సహిత సహస్ర చండీయాగం మహోత్సవంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

*–కొండాపూర్, డిసెంబర్ 18*



హాఫీజ్‌పేట్ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

*–కొండాపూర్, డిసెంబర్ 18*



కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్, రాఘవేంద్ర కాలనీల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, గణపతి, బస్వరాజ్, పాస్టర్లు టీఆర్ రాజు, జర్మయ్య, క్రైస్తవులు పాల్గొన్నారు.

*– కొండాపూర్, డిసెంబర్ 18*

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

మియాపూర్ , డిసెంబర్ 18 : మియాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం వసుంధరాదేవి, బాల్‌రెడ్డి, మదన్‌మోహన్ , సత్యనారాయణ, గౌసియా, వీణ, బాలాజీ పాల్గొన్నారు.



యూసుఫ్‌గూడ ప్రథమ పటాలం పోలీస్ లైన్‌లోని 'శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి' ఆలయంలో కమాండెంట్ పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేనసహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ పి.మురళీకృష్ణ, భాగ్యలక్ష్మి దంపతులు, వెంకటకృష్ణ రఘునాథ రాజు, శ్రీదేవి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

**– జూబ్లీహిల్స్, డిసెంబర్18**

# ప్రజలకు మరింత సేవ చేస్తా..



ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న నెక్టార్ గార్డెన్స్ ప్రతినిధులు

మియాపూర్ , డిసెంబర్ 18: నియోజకవర్గ ప్రజలు పార్టీ శ్రేణులందరి ఆదరాభిమానాలతోనే హ్యాట్రిక్ సాధించినట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రాబోయే ఐదేండ్లు ప్రజలకు మరింత సేవ చేసి వారి రుణం తీర్చుకుంటానన్నారు. హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే గాంధీని మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నేతలు, కొండాపూర్ డివిజన్ నెక్టార్ గార్డెన్స్ ప్రతినిధులు సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని ఎన్నటికీ మరువబోనని ,వారికి అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ప్రతిపక్ష సభ్యుడిగా ఉన్నా ప్రభుత్వంతో పోరాడి అధిక నిధులు సమీకరించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.

## 'రేగులకుంట'సుందరీకరణ పనుల పరిశీలన

కొండాపూర్, డిసెంబర్ 18 : సుందరీకరణ పనులతో రేగులకుంట చెరువు దశ, దిశ మారుతుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆయన చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ కాలనీ రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ప్రముఖ ఐటీ సంస్థ సేల్స్ ఫోర్స్ సీఎస్ఆర్ నిధులతో రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను చేపడుతున్నదని తెలిపారు.చెరువులోని నీరు కలుషితమవకుండా జాగ్రత్తలు, కబ్జాకు గురవకుండా చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సేల్స్ ఫోర్స్ సంస్థ ప్రతినిధులు చైతన్య తాళ్లూరి, బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్ రావు, పూర్ణచందర్, సీతారామయ్య, చంద్రశేఖర్, ప్రశాంత్, సందీప్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

ఎర్రగడ్డ, డిసెంబర్ 18: పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు సోమవారం వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టారు. బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తా, మోతీనగర్ చౌరస్తా, ఎర్రగడ్డ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ పీఎస్‌కు చెందిన ఎస్సైలు నరేశ్, ఖాజామియా సిబ్బందితో తనిఖీలు చేపట్టారు.షేరింగ్ ఆటోలతో పాటు కార్లు, భారీ వాహనాలను రోడ్డు పక్కన ఆపి వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అలాగే పలు రకాల సామగ్రితో వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

కొండాపూర్, డిసెంబర్ 18 : అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో సోమవారం అక్రమ నిర్మాణాలను జెడ్సీ ఆదేశాల మేరకు ఏసీపీ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. పునాదుల స్థాయిలో ఉన్న వాటిని కూల్చివేసినట్లు ఏసీపీ రాజ్‌కుమార్ తెలిపారు. మిగతా నిర్మాణాలను ఎక్కడికక్కడే నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆస్తి పన్ను లక్ష్యం చేరుకోవాలి



అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న చందానగర్ డీసీ వంశీకృష్ణ

మియాపూర్ , డిసెంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఆస్తి పన్ను వసూలుపై సిబ్బంది దృష్టి పెట్టాలని చందానగర్ డీసీ వంశీకృష్ణ పేర్కొన్నారు. గడువులోగా వంద శాతం ఆస్తి పన్ను లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. చందానగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను వసూలు పురోగతిపై పన్ను విభాగం ఏఎంసీలు, టీఐలతో డీసీ సోమవారం తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.113 కోట్ల మేర ఆస్తి పన్ను వసూలే లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు రూ. 69 కోట్లు వసూలు అయిందన్నారు. మొండి బకాయిదారులను గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలో ఎంఎంసీలు, టీఐలు రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలని, బిల్ కలెక్టర్లు విధిగా క్షేత్రస్థాయిలో గృహ, వాణిజ్య సముదాయాల నుంచి పన్ను వసూలు చేపట్టాలన్నారు. పన్ను వసూలులో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీలు, టీఐలు పాల్గొన్నారు.

## అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలి

జూబ్లీహిల్స్, డిసెంబర్ 18: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో అర్హులను ఓటరుగా నమోదు చేయాలని, ఓటరు జాబితాలో సవరణలుంటే పూర్తి చేయాలని జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సేవా ఎస్లావత్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకంగా.. పకడ్బందీగా ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. సోమవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో బీఎల్ఓస్, బీఎల్ఓ సూపర్‌వైజర్స్‌కు ఫొటో ఎలక్టోరల్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఈఆర్ఓ సేవా ఎస్లావత్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతీ యువకులను ఓటరుగా నమోదు, అడ్రస్‌లు మారిన ఓటర్లకు సవరణలు, చనిపోయిన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ బాల్‌రాజ్, ఏఎంఓహెచ్ డాక్టర్ కెఎస్ రవి, మాస్టర్ ట్రైనర్స్‌తో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బీఎల్‌ఓలకు శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్, పాల్గొన్న ఈఆర్వో, అధికారులు


**ఫారం నం. NCLT.3A (రూల్ 35 క్రింద)**
**నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ సమక్షంలో**
**హైదరాబాద్ బెంచ్**
**హైదరాబాద్ వద్ద**
**CH. రవీంద్రబాబు విషయంలో**
**(చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెక్‌కు పర్సనల్ గ్యారంటార్)**
**IN**
**ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016 విషయంలో**
**IN**
**కంపెనీ పిటీషన్ (IB) నం. 225/123/HDB/2023.**

**దిగువ వాటి విషయంలో:**
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,**
**స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** .... **అప్లికెంట్/ఫైనాన్షియల్ క్రెడిటార్**
**వర్సస్**
**Ch. ఆదెయ్య**
**ఇం.నం.8-3-988/19, SBH కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ – 500073**
... **రెస్పాండెంట్స్/ పర్సనల్ గ్యారంటార్**

**నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ రూల్స్, 2016లోని రూల్ 35 మరియు 70 క్రింద పిటీషన్ నోటీసు**

ది ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 121 క్రింద కంపెనీ పిటీషన్ (IB) నం. 225/123/HDB/2023ను బ్యాంక్‌రప్టసీ ప్రాసెస్ ప్రారంభించుటకు 06–10–2023న ఫైనాన్షియల్ క్రెడిటార్ దాఖలు చేసారు. 7 డిసెంబర్ 2023న విచారణ సమయంలో రెస్పాండెంట్‌కు నోటీసు ''చిరునామాదారు సూచన లేకుండా వెళ్ళిపోయారు'' అనే ఎండార్స్‌మెంట్‌తో అందజేయబడకుండానే వాపసు వచ్చినదని గౌరవనీయ ట్రిబ్యునల్ గమనించినది. అందువలన గౌరవనీయ ట్రిబ్యునల్ ప్రచురణ ద్వారా నోటీసు జారీ చేయుటకు ఉత్తర్వు చేసినది. అందువలన ఆ ప్రకారం ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా CP(IB) నం. 225/123/HDB/2023 ను గౌరవనీయ NCLT హైదరాబాద్ బెంచ్–I సమక్షంలో 16 జనవరి 2024న విచారించుటకు వాయిదా వేయడమైనది. సదరు పిటీషన్‌కు మద్దతు తెలిపే లేదా వ్యతిరేకించాలకునే ఎవరైనా వ్యక్తి పిటీషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజులు ముందుగా పిటిషనర్ అడ్వకేట్‌కు చేరువిధంగా అతని పేరు మరియు చిరునామాతో, అతను లేదా అతని అడ్వకేట్ సంతకంచేసి అతని ఉద్దేశ్య నోటీసును పిటిషనర్ యొక్క అడ్వకేట్‌కు పంపవలెను. అతను పిటిషన్‌ను వ్యతిరేకించాలనుకుంటే వ్యతిరేకించుటకు కారణాలు లేదా అతని అఫిడవిట్ కాపీని అట్టి నోటీసుతో పాటు దాఖలు చేయాలి.

సం/– **అల్లూరి కృష్ణంరాజు, D.A. సూర్యనారాయణ రాజు,** అడ్వకేట్స్
201, మెగాశ్రీ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ – 500082.
సెల్ నం. 9849560330, అప్లికెంట్ / ఫైనాన్షియల్ క్రెడిటార్ తరపు కౌన్సెల్
తేది:16–12–2023, ప్రదేశం: హైదరాబాద్

**ఫారం నం. NCLT.3A (రూల్ 35 క్రింద)**
**నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ సమక్షంలో**
**హైదరాబాద్ బెంచ్**
**హైదరాబాద్ వద్ద**
**CH. రవీంద్రబాబు విషయంలో**
**(చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెక్‌కు పర్సనల్ గ్యారంటార్)**
**IN**
**ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016 విషయంలో**
**IN**
**కంపెనీ పిటీషన్ (IB) నం. 223/123/HDB/2023.**

**దిగువ వాటి విషయంలో:**
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,**
**స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** .... **అప్లికెంట్/ఫైనాన్షియల్ క్రెడిటార్**
**వర్సస్**
**Ch. రవీంద్రబాబు తండ్రి శ్రీ Ch. ఆదెయ్య, ఇం.నం.8-3-988/19, SBH కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ – 500073** ... **రెస్పాండెంట్స్/ పర్సనల్ గ్యారంటార్**

**నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ రూల్స్, 2016లోని రూల్ 35 మరియు 70 క్రింద పిటీషన్ నోటీసు**

ది ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 121 క్రింద కంపెనీ పిటీషన్ (IB) నం. 223/123/HDB/2023ను బ్యాంక్‌రప్టసీ ప్రాసెస్ ప్రారంభించుటకు 06–10–2023న ఫైనాన్షియల్ క్రెడిటార్ దాఖలు చేసారు. 7 డిసెంబర్ 2023న విచారణ సమయంలో రెస్పాండెంట్‌కు నోటీసు ''చిరునామాదారు సూచన లేకుండా వెళ్ళిపోయారు'' అనే ఎండార్స్‌మెంట్‌తో అందజేయబడకుండానే వాపసు వచ్చినదని గౌరవనీయ ట్రిబ్యునల్ గమనించినది. అందువలన గౌరవనీయ ట్రిబ్యునల్ ప్రచురణ ద్వారా నోటీసు జారీ చేయుటకు ఉత్తర్వు చేసినది. అందువలన ఆ ప్రకారం ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా CP(IB) నం. 223/123/HDB/2023 ను గౌరవనీయ NCLT హైదరాబాద్ బెంచ్–I సమక్షంలో 16 జనవరి 2024న విచారించుటకు వాయిదా వేయడమైనది. సదరు పిటీషన్‌కు మద్దతు తెలిపే లేదా వ్యతిరేకించాలకునే ఎవరైనా వ్యక్తి పిటీషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజులు ముందుగా పిటిషనర్ అడ్వకేట్‌కు చేరువిధంగా అతని పేరు మరియు చిరునామాతో, అతను లేదా అతని అడ్వకేట్ సంతకంచేసి అతని ఉద్దేశ్య నోటీసును పిటిషనర్ యొక్క అడ్వకేట్‌కు పంపవలెను. అతను పిటిషన్‌ను వ్యతిరేకించాలనుకుంటే వ్యతిరేకించుటకు కారణాలు లేదా అతని అఫిడవిట్ కాపీని అట్టి నోటీసుతో పాటు దాఖలు చేయాలి.

సం/– **అల్లూరి కృష్ణంరాజు, D.A. సూర్యనారాయణ రాజు,** అడ్వకేట్స్
201, మెగాశ్రీ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ – 500082.
సెల్ నం. 9849560330, అప్లికెంట్ / ఫైనాన్షియల్ క్రెడిటార్ తరపు కౌన్సెల్
తేది:16–12–2023, ప్రదేశం: హైదరాబాద్